నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

జమిలి ఎన్నికలు ..
దేశ ఫెడరల్ వ్యవస్థకు విఘాతం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముందుకు తెస్తున్న జమిలి ఎన్నికల దేశ ఫెడరల్ వ్యవస్థకు విఘాతం అని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ విమర్శించారు, బుధవారం సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సమావేశం కిల్లెగోపాల్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది .దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరై ప్రసంగిస్తూ ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే చట్టం ,ఒకే సంస్కృతి ,ఒకే నాయకుడు అన్న సిద్ధాంతంతో కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్చ చేస్తుందని , కేంద్ర క్యాబినెట్ జెమిలి ఎన్నికలపై వేసిన ఏకసభ్య కమిషన్ మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ రిపోర్టు ఇస్తూ జెమినీ ఎన్నికలు సమంజసం అని రిపోర్ట్ ఇవ్వడం ఆగమేఘాలపై క్యాబినెట్ ఆమోదించడము. బీజేపీ ఫాసిస్టు విధానం బట్టబయలైందని. భారతదేశం రాష్ట్రాల సమూహమని అలాంటి రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, కేంద్ర ప్రభుత్వం ఏకచిత్రాధిపత్యంగా నిరంకుషత్వంగా వ్యవహరించడానికి రాష్ట్రాల హక్కులను కాలరాయడానికి ఫెడరల్ వ్యవస్థను నిర్వీర్యపరిచి ఒకే భాష ,ఒకే చట్టం ,ఒకే దేశం ,ఒకే ఎన్నిక ,ఒకే సంస్కృతి ,అనే పద్ధతుల్లో దేశ సమైక్యతను దెబ్బతీయడానికి బీజేపీ, ఆర్ఎస్ఎస్ దాని పరివార సంస్థలు వ్యవహరిస్తున్నాయని, దీనిని తీవ్రంగా వ్యతిరేకించాలని జమిలి ఎన్నికలపై ప్రజానీకానికి అవగాహన కల్పించడానికి సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ 15 రోజులపాటు ప్రజా అవగాహన కార్యక్రమం చేపట్టిందని, మోడీ అమిత్ షా అదానీ, అంబానీల విధానాలను వెనక్కి కొట్టేరకంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో మహిళలు పిల్లలపై జరుగుతున్న హత్యాలు, హత్యాచారాలు అవమానాలు మహిళా హక్కుల రక్షణ కోసం సీపీఐ(ఎం) ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా పోరాటాలకు మద్దతునిస్తూ మహిళల పైన జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను ఖండించాలని సీపీఐ(ఎం) పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న రేషన్ కార్డులు ,ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూములు, అధిక ధరలు రైతాంగ సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు ,భూ సమస్యలు తదితర వాటిపై ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇందులో జిల్లా కార్యవర్గ సభ్యు లు నల్లవెల్లి కురుమూర్తి, వీ. పద్మ ,చంద్రకాంత్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు ,జిల్లా కమిటీ సభ్యులు రాజ్ కుమార్ ,జగన్, నంసింహులు లక్ష్మయ్య,కడియాలమోహన్ ,దీప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ..
ధాన్యం సేకరణ కేంద్రాలను కొనసాగించాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం 2024-25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఐ .కే.పీ.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు, సీ.సీ.లు ట్యాబ్ ఎంట్రీ అపరేటర్లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోలు పై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తిగా పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగాలించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేరువేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్లైన్లో వివరాలు నమోదు కోసం ట్యాబ్ లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం,టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు రూ.2320 లు, సాధారణ రకం రూ. 2300 మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సన్న రకం ధాన్యంకు ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ.500లు చెల్లించ నున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకొని రైతులకు నష్ట పరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరగదన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500లు బోనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించి చే విషయంలో జాగ్రతలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీ.అర్.డీ.ఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల సంస్థ డీ.ఎం.విక్రమ్, అదనపు పీ.డీ. జోజప్ప, ట్యాబ్ ఇన్‌చార్జీలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎస్టీమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్



నవతెలంగాణ - మిడ్జిల్

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల బుద్ధి చెప్తారని అన్నారు. తొలిసారిగా మండలానికి వచ్చిన ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుకు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రటరీ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి , మండల అధ్యక్షులు నరెందర్ ,మహబూబ్నగర్ జిల్లా బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, మహేందర్ , మండల ప్రధాన కార్యదర్శులు వాసు, మండల వైస్‌ప్రెసిడెంట్ వేంకట్ రెడ్డీ , వివిధ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం : కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూరు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 6, షెడ్యూల్ ట్రైబ్ చెందిన వారికి 14, దివ్యాం గులు ఒకరు మొత్తం 21 మందికి పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశం లో పరిశ్రమల శాఖ జీ.ఎం. శ్రీలక్ష్మి, గనుల శాఖ ఏ.డీ.సంజయ్ కుమార్, భూగర్భ జల వనరుల శాఖ డీ.డీ.రమాదేవి ,సహాయ కార్మిక శాఖ కమిషనర్ స్వామి, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి నీరు చిచ్చు..
నల్లబారిన తెల్లబంగారం



- అధిక వర్షాలకు సాగు భూములు నీటిమయం
- నేలకొరిగిన మిర్చి
- సగానికి పైగా దిగుబడి తగ్గే అవకాశం
- ఆందోళనలో రైతాంగం



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అధిక వర్షాలు వల్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో పత్తి , మిర్చి పంటలను అధికంగా సాగు చేశారు. జూన్ మొదటి వారంలోనే వర్షాలు పడటంతో పంటల దిగుబడి ఆశజనకంగా ఉంటుందని ఆశి ంచారు. అదిక వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిర్చి విత్తనాలను తులం లెక్కన ఖరీదు చేశారు. తులం ఐదు వందలు పెట్టి వేసిన పంట కళ్ల ముందే పడిపోవంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో మిర్చి 50 వేల ఎకరాలలో సాగు చేస్తారు. అత్యధికంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ పంటను సాగు చేస్తారు. ఎర్ర భూముల్లో సాగయ్యే ఈ పంట ఖరీఫ్ రబీ మధ్య కాలంలో సాగు చేస్తారు. కురిసిన బారీ వర్షాలకు పంట బారీగా నష్టపోయింది. చెట్లు నేలకొరిగాయి. పొలం మొత్తం నీరు చిచ్చు లేచింది. పంట దెబ్బతినడం వల్ల దిగుబడి పూర్తిగా తగ్గి పోయే అవకాశాలు ఉన్నాయి. ఇక పత్తి నల్ల రేగడితో పాటు ఎర్రభూముల్లో సాగు చేస్తారు. అధిక వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 32,866 ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తారు. ఇక్కడ 82, 165 బేళ్ల పత్తి దిగుబడి రావల్సి ఉంది. నారా యణపేటలో 66,862 ఎకరాలలో పత్తి సాగు చేయగా 167,155 బేళ్ల పత్తి దిగుబడి రావాలి. నాగర్‌కర్నూల్‌లో 85,413 ఎకరాలో పత్తి సాగు చేశారు. ఇక్కడ 213,532 బేళ్ల పత్తి దిగుబడి రావల్సి ఉంది. గద్వాల జిల్లాలో 52,296 ఎకరాలలో 130, 740 బేళ్ల దిగుబడి రావల్సి ఉంది. వనపర్తి జిల్లాలో 5800 ఎకరాలలో 14,500 బేళ్ల పత్తి దిగుబడి రావల్సి ఉంది. పంట తీరును పరిశీలిస్తే.. అందులో కేవలం 10 అ యినా... దిగుబడి వచ్చే అవకాశాలు లేవని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాడూరు మండలం గుంతకోడూరు గ్రామంలో మొత్తం 2500 ఎకరాల సాగు భూమి ఉంది. ఇక్కడ వెయ్యి ఎకరాలలో పత్తి, మరో 100 ఎకరాలలో మిర్చి పంటను సాగు చేస్తారు. ఈ గ్రామంలో చింతకాయల వెంకటేష్, బాలరాజు, మల్లయ్య రైతుల రెండు ఎకరాల చొప్పను పంట దెబ్బతిన్నది. నడిగడ్డ గ్రామంలో మొత్తం 2వేల ఎకరాల సాగు భూమి ఉంది. ఇక్కడ అధికంగా పత్తి, వరి పంటలు సాగు చేస్తారు. పత్తి 700 ఎకరాలలో మర్చి 50 ఎకరాలలో సాగు చేస్తారు. గొర్ల బాలస్వామివి రెండు ఎకరాలు, కాశ న్న వి 2 ఎకరాల పత్తి పూర్తిగా దెబ్బతిన్నది. అధిక వర్షాల మొక్క, కంది పంటలు సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

జిల్లాలో కురిసిన అధిక వర్షాలకు పంటలు బాగా దెబ్బతిన్నాయి.పత్తి , మిర్చి పంటలు సాగు చేసిన రైతులకు తీరని నష్టం వాటిల్లింది.ఎకరాలో 20 క్వింటాల్ రావాల్సిన పత్తి ఐదు క్వింటాళ్లు కూడా వచ్చే స్థితి లేదు. నష్టపోయినపత్తి,మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

- బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్.

ఎర్రపొలంలో మిర్చివేస్తే..

ఎర్ర పొలంలో మిర్చి వేస్తే... అధిక దిగుబడి వస్తుందని నమ్మాను. పుట్టిన కాడల్ల అప్పులు చేసి విత్తనాలు వేశాం. నారు ఏపుగా పెరిగితే మురిసిపోయాను. తీరా అధిక వర్షాలకు నారు నేలపై ఒరి గింది. పొలంలో నడిస్తే. కాలి జాడల్లో నీరు నిలుస్తోంది. 15 రోజులయినా.. నీరు ఇంకిపోయే అవకాశాలు లేవు.

- చింతకాయల వెంకటేష్ , రైతు

నాకున్న రెండు ఎకరాలలో పత్తి పంట సాగు చేశా. ఏపుగా పెరిగిన పత్తి ఆశించిన దిగుబడి వస్తే.. అప్పులు తీరు తాయని అనుకున్నా. మొహం చూడకుండా పెట్టుబడి పెట్టాను. రెండు 45 రోజులుగా కురిసిన వర్షాలకు పత్తి నేలపాలయ్యింది. పూత రాలిపోయి పంట లూటి దశకు చేరుకుంది. ఎకరాకు 20 క్వింటాళ్లకు పైగానే దిగుబడి వస్తుందని నమ్ముకున్న మాకు నిరాశే మిగిలింది. ఐదు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే అవకాశాలు లేవు.

- గొర్లబాలస్వామి, రైతు తెలకపల్లి మండలం నడిగడ్డ గ్రామం.

అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదు

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ - జడ్చర్ల

అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదని, రెండేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లకాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో నియోజకవర్గానికి నిధులను తీసు కువ స్తున్నామని చెప్పారు. అయితే తాము చేస్తున్న అభి వృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకులు అడ్డు కోవాలని చూస్తే ఇకపై సహించబోమని హెచ్చ రించారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ పెద్ద చెరువులోకి బుధవారం ఆయన మత్స్యశాఖ ఆధ్వ ర్యంలో 60 వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు అనేక దౌర్జన్యాలు, నిర్బంధాలకు గురయ్యారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తాను బీఆర్ఎస్ నాయకుల విష య ంలో సంయమనం పాటించాలని కాంగ్రెస్ కార్య కర్తలను కోరానని చెప్పారు. రెండేళ్ల పాటు పూర్తిగా నియోజకవర్గ అభివృద్ధి పైనే దృష్టి పెట్టి, తాను ఏ మేరకు అభివృద్ధి చేయగలనో చేసి చూపిస్తానని కార్యకర్తలకు సూచించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే గడచిన 11 నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పథ కాలను, నిధులను తాను నియోజకవర్గానికి తీసుకు వచ్చానని, ముఖ్యంగా బీఆర్ఎస్ పాలనలో అధ్వాన్న ంగా మారిన రోడ్లను అభివృద్ధి చేయడానికి గత పదేళ్ల కాలంలో ఎన్నడూ రానంత ఎక్కువగా నిధు లను తీసుకువచ్చామని గుర్తు చేసారు. అయితే కొం దరు బీఆర్ఎస్ నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అయితే అలాంటి పనులను ఇకపై సహించబోమని స్పష్టం చేశారు. అభివృద్ధికి అడ్డు పడేవారికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తమ సహనాన్ని పరీక్షించవద్దని కోరారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఉన్న 386 చిన్నా, పెద్దా చెరువులు, కుంటల్లోకి ఈ ఏడాది కూడా 24.72 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం వేస్తోందనిచెప్పారు. నియోజకవర్గంలో నస్రుల్లాబాద్, మిడ్జిల్ చెరువులు రెండు పెద్దవి కాగా ఈ ఏడాది వీటిలోకి 90 వేల చేప పిల్లలను వదలడం జరుగుతోందని తెలిపారు. పెద్ద చెరువుల్లో మాత్రం మూడు రకాలైన చేప పిల్లలను వదలడం జరుగు తుందని తెలిపారు. వీటిలో ఒక రకం చేపలు నీటి ఉపరితం పై భాగంలో ఎక్కువగా ఉంటూ సూర్య రశ్మిని గ్రహించి బతుకుతాయని, మరో రకం చేపలు ఎక్కువగా నీటి మధ్యలో ఉంటూ అక్కడ దొరికే మేతపై ఆధారపడి పెరుగుతాయని అన్నారు. ఇంకో రకం చేపలు నీటి అడుగు భాగాన ఉంటూ అక్కడ దొరినే నాచు మొక్కలు తింటూ పెరుగుతాయన్నారు. ఈ విధంగా మూడు రకాలైన చేపలు ఉండటం వల్ల అవి పరస్పరం హాని చేసుకోకుండా చెరువులో వృద్ధి చెందుతాయని వివరించారు. చిన్న చెరువులు, నీటి కుంటల్లో 23.82 లక్షల బంగారుతీగ రకానికి చెందిన చేప పిల్లలను వదలడం జరుగుతోందని చెప్పారు.



గ్రామస్తులు ఈ చెరువులు, కుంటల్లోని చేపలను సంరక్షించుకోవాలని కోరారు. నస్రు ల్లాబాద్ చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకు ంటా మని, దీనికి ఈ ఏడాది బడ్జెట్లోనే నిధులను తీసుకు వస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు. నస్రుల్లాబాద్ చెరువు కట్ట మరమ్మత్తులకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నస్రుల్లాబాద్ కు 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరైందని, నిర్మా ణానికి అవసరమైన భూమిని గుర్తించే పనిని త్వరగా పూర్తి చేసి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రారం భించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ తంగెళ్ల జ్యోతి, మత్స్యశాఖ సహాయ సంచాలకులు రాధా రోహిణి, ఎమ్మార్వో బ్రహ్మం గౌడ్, ఎంపీడీఓ విజయ్ కుమార్ తదితరులు కూడా కూడా పాల్గొన్నారు.



ఎల్.అర్.ఎస్.దరఖాస్తుల పరిశీలన
త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ విజయే ందిర బోయి అధికారులను ఆదేశించింది. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ఎం.పీ. ఓ .లు, ఇరిగేషన్ ఏ.ఈ.లు,అర్. ఐ.లు, పంచాయతీ కార్యదర్శులు,వార్డ్ ఆఫీసర్ లతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిసత్వరం పరిష్కరించాలని ఆదేశించారు క్షేత్ర స్థాయిలో వారికి వస్తున్న సందేహాలను నివృత్తి చేశారు .వివిధ శాఖల అధికా రులు సమన్వయంతో దరఖాస్తులను సత్వరం పూర్తిచేయాలని తెలి పారు. అధికారులు వారి స్థాయిలో పెండెన్సీ తగ్గించుకోవాలని ఆదేశించారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు దరఖాస్తుల లో కోర్టు కేసులు, అసైన్మెంట్ నాలా తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,స్పెషల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, డీపీఓ పార్థసారథి, మున్సిపల్ కమిషనర్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని..
పరామర్శించిన మాజీ మంత్రి

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర మండలంలోని మోదంపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ బీఆర్ఎస్ సీనియర్ యువ నాయకులు నాయిని స్వామి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి. బుధవారం నాయిని స్వామి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉండి ఎల్లవేళలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. స్వామి మరణం తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే సొంత పూచికతో రూ.10,0000/- పార్టీ అన్ని విధాలుగా స్వామి కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.అలాగే పార్టీ పరంగా సభ్యత్వ ఇన్సూరెన్స్ వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన కుటుంబానికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉన్నారు.



చివరి గింజ వరకూ వరిని కొంటాం..

- రైతులు మోసపోకుండా చర్యలు తీసుకుంటాం
- ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు సిద్ధం
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ - జడ్చర్ల

ఖరీఫ్ సీజన్ లో రైతులు పండించిన వరి ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఇందిర క్రాంతి పథంకు చెందిన మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్‌లో బుధ వారం ఐకేపీకి చెందిన వరి ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగానే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ వరి పండించే రైతులు మధ్యదళారుల చేతుల్లో మోసపోయి తక్కువ ధరలకే తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోకూడదనే లక్ష్యంతో మహి ళా సంఘాల ద్వారా ధాన్యం కొను గోలు కేంద్రా లను ఏర్పాటు చేసి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని చెప్పారు. ఈ ఏడాది సన్న ధాన్యం క్వింటాల్ కు రూ.2320 లతోపాటుగా రూ.500 బోనస్ కూడా ఇస్తోందని చెప్పారు. దొడ్డు ధాన్యానికి రూ.2300 ధర చెల్లిస్తోందని తెలిపారు. గత ఏడా దిలో జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల, నవాబు పేట, బాలానగర్, రాజాపూర్, మిడ్జిల్, ఉర్కొండ మండలాల్లో రూ.36.33 కోట్ల విలువైన ధాన్యాన్ని కొనుగోలు చేసిందని తెలిపారు. ఈ ఏడాది కూడా ధాన్యం కొనుగోలుకు 40 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. బాలానగర్ మండంలో చిన్నరేవల్లి, బాలానగర్, హేమాజీపూర్, మదంపల్లి, బాలానగర్ సింగిల్ విండో సొసైటీ, జడ్చర్ల మండలంలో బాదేపల్లి, నస్రుల్లాబాద్, కోడ్గల్, పెద్దఆదిరాల గ్రామాల్లోనూ, మిడ్జిల్ మండలంలో భైరంపల్లి, చిలువూరు, దోనూరు, కంచన్ పల్లి, కొత్తూరు, మల్లాపూర్, మసిగుండ్లపల్లి, మిడ్జిల్, మున్ననూరు, వల్లభురావుపల్లి, వెలు గొమ్ముల, వేముల,వాడ్యాల గ్రామాల్లోనూ, నవా బుపేట మండలంలో చౌడూరు, గురుకుంట, కాకర్ల పహాడ్, కారుకొండ, కొల్లూరు, కూచూరు, లిం గంపల్లి, లోకిరేవు, నవాబుపేట, ఇప్పటూరు, రుద్రా రం, పోమాల్ తదితర గ్రామాల్లోనూ, రాజాపూర్ మండంలో ఈద్గాన్ పల్లి, రాఘవాపూర్, రాజాపూర్, రంగారెడ్డి గూడ గ్రామాల్లోనూ, ఉర్కొండ మండలంలో జకినాలపల్లి, బొంరాస్ పల్లి, ఉర్కొండపేట గ్రామాల్లోనూ వరి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు. ప్రభుత్వం ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో తూకాలు సక్రమంగా ఉంటాయని, ఎంఎస్పి ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తారని, అందుకే రైతులందరూఈ కేంద్రాలను వినియో గించుకో వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ధాన్యం అమ్మకానికి రావడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ రైతుల ందరికీ ఈ కేంద్రాలకు సంబంధించిన సమా చారం ఉండాలన్న ఉద్దేశంతో ముందుగానే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తోందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ తంగెళ్ల జ్యోతి, మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, జడ్చర్ల ఎమ్మార్వో, ఎంపిడీఓ, ఎఇఓ, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సునీత, ఐకేపీ ఏపీఎం మాల్యానాయక్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-వనపర్తి

చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని డిఫెన్స్ లీగల్ హెడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య విద్యార్థులకు సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రం పరిధిలోని నాగవరం మహాత్మా జ్యోతిబా పూలే, బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఉత్తరయ్య వినియోగదారుల చట్టం గురించి వివరిస్తూ సరుకులు కొనే ముందు వాటి పై ధర, ఎక్స్‌పైర్ డేట్‌ను పరిశీలించాలని, అధిక రేట్లకు విక్రయిస్తే వినియోగదారుల ఫోరం టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్‌హెడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శ్రీదేవి, ఎం.లక్ష్మి, వై.శోభారాణి, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం ఎంఈఓగా ఫరూక్ హుస్సేన్

నవతెలంగాణ-మదనాపురం

మదనాపూర్ మండల విద్యాశాఖ అధికారిగా షేక్ ఫారూక్ హుసేన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయనను ఎంఈఓ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రావూఫ్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.అంజాద్ అలీ, మండల కాంగ్రెస్ నాయకుడు గుండ్రాతి సురేందర్ గౌడ్, ఎమ్మార్పీ జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి
- పండుగ సాయన్న విగ్రహావిష్కరణ



పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -పెద్దమందడి

ప్రభుత్వ పథకాల అమలులో పార్టీలకతీతంగా అమలు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. బుధవారం ఖిల్లాఘనపురం మండల పరిధిలోని షాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పండుగసాయన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముదిరాజ్ సంఘంతో పాటు గ్రామస్తులంతా ఐక్యంగా సాహస వీరుడు సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. పార్టీలను పక్కకు పెట్టి షాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొని ఆదర్శంగా నిలువాలన్నారు. మొదటగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం గ్రామస్తులు ఐక్యంగా ఇండ్లులేని నిరుపేదలను గుర్తించాలన్నారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యాసంగి పంటల సాగుపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి

నవతెలంగాణ-ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని కొంకరువానిపల్లి గ్రామంలో బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వచ్చే యాసంగిలో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి అరవింద్ పంటల సాగు, చీడ పీడలనివారణా చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మోహన్, గ్రామస్తులు నాగరాజు, గొల్ల కురుమూర్తి, సుధాకర్, రైతులు పాల్గొ న్నారు.

వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు నేడు భూమి పూజ

నవతెలంగాణ- వనపర్తి

మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ చేయనున్నట్లు వాల్మీకి సంఘం నాయకులు తెలిపారు. బుధవారం వనపర్తిలో వారు విలేఖరులతో మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి బోయలు, పెద్దలు, అధిక సంఖ్యలో హాజరై జయ ప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు, వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు బోయ మురళి, సింగోటం నాయుడు ఎర్ర రవి, ఎద్దుల రవి, వెంకటేష్ నాయుడు, మండ్ల రాఘవేంద్ర, విష్ణు, బలరాం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లు

- జిల్లాలో కొత్తగా 6 కోర్సులు ప్రారంభం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి ఐటీఐ ల్లో 2024 సంవత్సరానికి గాను వాక్ ఇన్ స్పాట్ అడ్మిషన్ లో కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు సీటు రాని వారితో పాటు కొత్తవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. ప్రభుత్వం కొత్తగా ఆరు కోర్సులను ప్రారంభించిందన్నారు. మ్యానుఫ్యాక్చరింగ్, ప్రాసెస్ , కంట్రోల్ ఆటోమేషన్ ఒక సంవత్సరం కోర్సు, ఇండస్ట్రియల్ రోబోటిక్ మరియు డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఒక సంవత్సరం కోర్స్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ఒక సంవత్సరం కోర్సు, బేసిక్ డిజైనర్ మరియు విర్చువల్ వెరిఫైడ్, మెకానికల్ రెండు సంవత్సరాల కోర్సు, అడ్వాన్సుడ్ సిఎన్‌సి మ్యాచినింగ్ టెక్నీషియన్ రెండు సంవత్సరాల కోర్సు, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ రెండు సంవత్సరాల కోర్సుకు అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ తో పాటు ప్రింటెడ్ కాపీ తో అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 18 సాయంత్రం 5 గంటల లోపు నేరుగా హాజరుకావాలని, సీట్లు పూర్తిగా మెరిట్ మరియు ఖాళీల ఆధారంగా కేటాయించబడతాయని ఆయన తెలిపారు ఈ అకాశాన్ని పదో తరగతి ఉత్తీర్ణులైన వారు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9490202037, 7995 33 5372లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉపకార వేతనాల కోసం
దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు ఉపకార వేతనాల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నిషిత ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అం బేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ద్వారా ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహా యం కోసం ప్రభుత్వం ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవ కాశం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, స్విర్జర్లాండ్, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్, సౌత్ కొరియాల్లో ఉన్నత చదువులకు వెళ్లదలచిన వనపర్తి జిల్లాలోని విద్యా ర్థులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కొరకు http//telanganaepasscbbgov.in లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు గ్రాడ్యుయేషన్‌లో 60 శాతం మార్కులు, 35 సంవత్సరాలు మించ రా దని జీఆర్ ఇ/ జి మ్యాట్, టిఓఈఎఫ్ఎల్, జేఈఎల్టిఎస్, పిటిఈ పాసైన ఎస్సీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 8125436 540 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

మహిళా సంఘాల్లో.. రాజకీయం..

- నాయకుల ప్రోద్బలంతో ఏపీఎం ఇష్టారాజ్యం
- సభ్యులతో బలవంతంగా సంతకాలు, బుక్ కీపర్ ద్వారా తీర్మానం
- గ్రామ అధ్యక్షురాలి తొలగింపు
- మహిళల్లో ఐక్యత దెబ్బతీసేందుకేనని సభ్యుల ఆందోళన

పొదుపు సంఘాల్లో రాజకీయ నాయకుల జోక్యం అధికమైందని మహిళా సంఘాల సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ప్రోద్బలంతో మండల మహిళా సమాఖ్య ఏపీఎం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని.. సంఘం సభ్యులతో బలవంతంగా సంతకాలు పెట్టించి బుక్‌కీపర్ ద్వారా తీర్మాణం చేయించి గ్రామ అధ్యక్షురాలిని తొలిగించారని, ఇదంతా మహిళల్లో ఐక్యతను దెబ్బ తీసేందుకేనని వారు ఆరోపిస్తున్నారు.



గ్రామం సంఘం అధ్యక్షురాలిని ఎన్నుకుంటున్న సభ్యులు (పాత చిత్రం)

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలం కొన్నూరు గ్రామం మహిళా సంఘం అధ్యక్షురాలిగా కొనసాగుతున్న అర్చన పదవీ కాలం ముగియకుండానే ఆమె స్థానంలో కొత్త అధ్యక్షురాలిని ఎన్నుకున్నారు. సభ్యులతో సమావేశం నిర్వహించకుండా ఏపీఎం ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి బలవంతంగా సంతకాలు చేయించి బుక్‌కీపర్‌తో తీర్మాణం చేయించి జూలై 15వ తేదీన కొత్త అధ్యక్షురాలిని నియమించినట్లు కొం దరు సభ్యులు తెలిపారు. గ్రామ అధ్యక్షురాలిని ఎన్నుకోవాలంటే గ్రామంలోని అన్ని సంఘాలతో సమావేశం నిర్వహించి సభ్యులందిరి ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాల్సి ఉండగా సభ్యుల ఇంటికే వెళ్లి అప్పుడు అధికారం మారిందని వారితో బలవంతగా సంతకాలు పెట్టించి తీర్మాణం చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. అధ్యక్షురాలి పదవీ కాలం మూడు సంవత్సరాలు ఉండగా రాజకీయనాయకుల ప్రోద్బలంతో ఏపీఎం కృష్ణవేణి నిబంధనలకు విరుద్ధంగా అర్చనను 15 నెలలకే తొలగించినట్లు వారు ఆరోపిస్తున్నారు. కొత్త అధ్యక్షురాలిని ఇప్పుడెందుకు నియమిస్తున్నారని కొందరు సభ్యులు ఏపీఎంను ప్రశ్నించగా తనకు సంబంధం లేదని మీరు మీరు ఊర్లో చూసుకోండని సమాధానం ఇస్తోందని మహిళా సంఘం సభ్యులు తెలిపారు. బుక్ కీపర్ సంధ్యను అడగగా ఆమె కూడా తనకు తెలియదని సమాధానం దాటవేస్తుందన్నారు. అధికార పార్టీ నాయకులమో ప్రభుత్వం మాది.. మేము చెప్పినట్లే చేయాలంటున్నారని, పొదుపు సంఘాల్లో ఈ రాజకీయమేంటని, మహిళా సంఘాల్లోన్ని సభ్యులను విడదీసి సంఘాలను విచ్చినం చేయడానికేనా అన్ని వారు ప్రశ్నిస్తున్నారు. కాగా ఈ విషయంపై మాజీ అధ్యక్షురాలు పీడీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

విద్యాలయాల్లో ఖాళీ సీట్లను భర్తీ చేయాలి

- ఐడీఓసిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలో ఆయా కేటగిరీల వారీగా ఉన్న గురుకుల , రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ, బెస్ట్‌అవెలబుల్ వంటి విద్యాలయాల్లో 6వ తరగతి నుండి డిగ్రీ వరకు ఖాళీగా ఉన్న సీట్లను స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులు, డీసీఓలు, ఆర్సీఓలు, ప్రిన్సిపాల్, వైద్య శాఖ, ఆర్‌బీఎస్‌కే అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యా కేటగిరీల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు కేటాయించిన విద్యార్థుల మొత్తం సీట్లు, ప్రస్తుతం ఉన్న ఖాళీల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల, రెసిడెన్షియల్, కేజీబీవీ, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఖాళీలను స్పాట్ అడ్మిషన్‌ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఇందుకోసం కలక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సీటు కావాల్సిన విద్యార్థులు నేరుగా హెల్ప్ డెస్క్‌ను సంప్రదిస్తే సంబంధిత పాఠశాలల్లో స్పాట్ అడ్మిషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖాళీ సీట్లు భర్తీ అయ్యే వరకు హెల్ప్ డెస్క్ నిర్వహించి స్పాట్ అడ్మిషన్ లు కొనసాగించాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. సందేహాలు, సీట్ల ఖాళీల వివరాల కొరకు జీసీడీఓ శుభలక్ష్మి ఫోన్ నెంబర్9492765736 లేదా ఏఎంఓ మహేనంది నెంబర్ 9966070911 లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల్లో రక్త హీనత రాకుండా చూసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్‌ను ఆదేశించారు. వర్కర్లకు వైడల్ రక్త పరీక్షలు తరుచుగా చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రై డే పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. 17 సంవత్సరాలు దాటిన విద్యార్థుల ఓటరు నమోదుకు విద్యా సంస్థల్లో ఫారం (6) తీసుకొని పంపించాలని ఆదేశించారు. అనంతరం వైద్య శాఖ ఆధ్వర్యంలో అనీమియా నియంత్రణ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య అధికారి డా.జయచంద్ర మోహన్, సంక్షేమ శాఖల అధికారులు, ఆయా కళాశాలల డీసీఓలు, ఆర్సీఓలు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోండి

మహాలక్ష్మి, గృహజ్యోతి కొరకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని అర్హులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొరకు గృహాజ్యోతి పథకాలకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంకా మంజూరు కానివారు, లబ్ది పొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలు, కలెక్టరేట్ లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందన్నారు. ఇందుకు సంబంధించిన మార్గనిర్దేశాలను పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యం.నగేష్, సివిల్ సప్లై అధికారి కాశివిశ్వనాథ్, డీఎం ఇర్ఫాన్, డీటీలు పాల్గొన్నారు.

శిశు మరణాలను నియంత్రించాలి

వైద్యశాఖ అధికారులతో నవజాత శిశు మరణాల పై కలెక్టర్‌సమీక్ష నిర్వహించారు. నవజాత శిశు మరణాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్న కలెక్టర్, అందుకు గల కారణాలపై అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఎంసీహెచ్ లలో నవజాత శిశు మరణాలు చోటుచేసుకోకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో అబార్షన్లు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి, అందుకుగల కారణాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అబార్షన్లకు పాల్పడే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఆప్తాల్మాలజీ విభాగానికి సంబంధించిన ఆపరేషన్ థియేటర్, క్రిటికల్ కేర్ యూనిట్ విభాగానికి సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎన్‌కాస్(నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ సర్వీసెస్) సర్టిఫికేషన్ పొందడానికి పీహెచ్‌సిలు అర్హత సాధించే విధంగా సదుపాయాలను మెరుగు పరచాలని, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు వసతి కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారి జయచంద్రమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, డా.సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమల, చైతన్య గౌడ్, టీఎస్ఎంఐడీసీ ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆసుపత్రిలో పోస్టులను భర్తీ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ

నవతెలంగాణ- ఆత్మకూరు

వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అస్పత్రిలో ఎక్కువమంది సిబ్బంది కాంట్రాక్ట్ పద్దతిన పని చేస్తున్నారన్నారు. రెగ్యులర్ వైద్యులను నియమించాలన్నారు. రేడియాలజిస్ట్ లేకపోవడంతో చాలామంది రోగులు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆస్పత్రిలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు.

రేపు సీఎం కప్ టార్చ్ రిలే

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా కేంద్రానికి శుక్రవారం సీఎం కప్ టార్చ్ రిలే చేరుకుంటుందని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టీ.సుధీర్ కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు టార్చ్ రిలే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ, ప్రైవేటు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, క్రీడా సంఘాలు, క్రీడా అభిమానులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

19న ఉద్యోగ మేళా

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 19న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీపాషా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఐదు ప్రైవేటు కంపెనీల్లో 460 ఉద్యోగాల భర్తీ కోసం శనివారం ఉదయం 10:30 నుండి ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేళాకు పదో తరగతి పాసైన వారు, ఇంటర్, ఐటిఐ, ఎలక్ట్రికల్ డిప్లమా, డిగ్రీ, ఎంబీఏ, ఫార్మసీ చదివి 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులన్నారు. ఆసక్తిగల వారు ఆధార్ కార్డు, బయోడేటా ఫామ్ తో పీఎం కేకే సెంటర్, రామాలయం, శిశు మందిర్, సాయి నగర్ కాలనీలో జరిగే ఉద్యోగమేళాకు హాజరుకావాలన్నారు. ఎన్నికైన అభ్యర్థులకు వివిధ పోస్టుల వారీగా నెలకు రూ. 9వేల నుంచి రూ.30 వేల వరకు వేతనం ఉంటుందని మరిన్ని వివరాలకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఫోన్ నెంబర్ 9948568830, 9550205227 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

21న ఐటీఐలో అప్రెంటిస్ మేళా

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఐటీఐ పాసైన విద్యార్థులకు పరిశ్రమల్లో ఎమ్మెస్ డిఈ, డిఈ మరియు టీల్లో ఈనెల 21న ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ కె.రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని అభ్యర్థులు సం బంధిత విద్యార్హత ధ్రువ పత్రాలను అప్రెంటీస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని మేళాకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు ట్రైనింగ్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 9849244030ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నూతన ఉపాధ్యాయుల కేటాయింపు



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత మండలాలకు డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు బుధవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో రెండు మండలాలకు చెందిన విద్యాధికారులు బాలరాజు, లక్ష్మణ్ సింగ్ కు నియామక పత్రాలు అందజేశారు. ఆత్మకూరు మండలానికి ఐదుగురు , అమరచింత మండలానికి నలుగురు ఉపాధ్యాయులను కేటాయించినట్లు విద్యాధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యాయులకు మంచిగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.

పాన్‌గల్ మండలానికి ఇద్దరు..



నవతెలంగాణ - పాన్‌గల్

పానగల్ మండలానికి ఇద్దరు నూతన ఉపాధ్యాయులను కేటాయించినట్లు మండల విద్యాధికారి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లా విద్యాధికారి ఆదేశాలు మేరకు పానగల్ మండల పరిధిలోని దావజీపల్లి ప్రాథమిక పాఠశాల, కు ఒకరు, తెల్లరాళ్లపల్లి తండా డిఎస్‌టి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని నియమించినట్లు ఆయన తెలిపారు.

గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల జాడేది: ఏఐవైఎఫ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

అమర చింత మునిసిపాలిటీ లో క్రీడాకారుల ప్రాంగణాల జాడ ఏదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ. కుతూబ్ ప్రశ్నించారు. బుధవారం ఆయన అమరచింతలో విలేకరులతో మాట్లాడుతూ అమర చింత మున్సిపాలిటి ఏర్పడి 4 సంవత్సరాల 9 నెలలు గడుస్తున్నదన్నారు. మున్సిపాలిటి ఏర్పడ్డ తరువాత యువత క్రీడలపై ఆసక్తి పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పట్టణంలోని 10 వార్డులకు 10 స్థలాలలో ప్రభుత్వ భూమిని కేటాయించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో కొన్ని రోజుల క్రితం క్రీడా ప్రాంగణ బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. కానీ ఆ బోర్డులు ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. ఈ క్రీడా ప్రాంగణాల కోసం అమరచింత మున్సిపాలిటీక ఎన్ని మంజూరయ్యాయి. ఎన్ని క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు, వాటికి ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ ఎంత అన్నది పట్టణ ప్రజలకు తెలపాలని మున్సిపాల్ చైర్మన్, కమిషనర్‌ను డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో జరిగే అవకతవకలపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అవిల్, విజ్ఞాన్, చేతనే, విజయ్, మైబు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే అనిల్ రెడ్డి లక్ష్యం



నవతెలంగాణ - ఊరుకొండ

జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డిబడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించి పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన గంగపురం ఈశ్వరయ్య, అదే గ్రామానికి చెందిన గుండాల లింగమ్మ మరియు రాచాలపల్లి గ్రామానికి చెందిన రేవల్లి వెంకటయ్య భార్య రేవల్లి బాల్ నాగమ్మ మంగళవారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తలసాని అనిల్‌రెడ్డి తనవంతు సహాయముగా ఒక్కో కుటుంబానికి 5 వేల చొప్పున బుధవారం స్థానిక నాయకుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రాచాలపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, రెవల్లి మాజీ సర్పంచ్ సాంబశివుడు, పరుషరాములు, శాంతయ్య, బంటు, ముచ్చర్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార జంగయ్య, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ గారు, నాగరాజ్ యాదవ్, దారా వెంకటయ్య, రమేష్, శ్రీశైలం, బంగారయ్య, ప్రవీణ్, నాగర్జున, పలువురు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



22న సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌పై అవగాహన

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ఎన్జీవోస్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఈనెల 22న నిర్వహించబోయే సెల్ఫ్ ఎంప్లాయిమెంట్‌పై అవగాహన సదస్సుకు సరైన ప్రణాళికలతో సిద్ధం కావాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ లోని ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పలు పథకాలపై నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించే అవగాహన సదస్సుకు, ఏర్పాట్లు, తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు నిరుద్యోగ యువతకు, ప్రభుత్వాలు అందించే పథకాలపై పూర్తిగా అవగాహన కల్పించే విధంగా అధికారులు సమాయత్తం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ ప్రతినిధి వెంకట్, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ మేనేజర్లు చాగంటి, సురేష్, మేనేజర్ అశ్విని కుమార్, ఎల్‌డీఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ప్రణాళికలు సిద్ధం చేయండి

- డీఆర్డీఓ పీడీ ఓబులేష్



నవతెలంగాణ-తిమ్మాజిపేట

గ్రామ సభలు నిర్వహించి ఉపాధి పనులపై అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డీఆర్డీఓ పీడీ ఓబులేష్ సూచించారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన న్యూ ఫార్మేషన్ రోడ్డు ప్రాంతాన్ని స్థానిక అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద ఏయే పనులు గుర్తించారు, వాటికి సంబంధించిన రికార్డులు ఏవి ఎన్ని పనులు గుర్తించారు. తదితర అంశాల గురించి ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లను, పంచాయతీ కార్యదర్శినీ ఆయన అడిగారు. పనుల గుర్తింపుపై సరైన సమాధానం చెప్పకపోవడంతో పీడీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి చేపట్టాల్సిన ఉపాధి పనులకు సంబంధించి ఎలాంటి రికార్డులు లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి చేశారు. వెంటనే పనులకు సంబంధించిన రికార్డులను నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పనుల పట్ల పూర్తి వివరాలు రికార్డుపరంగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఆయన వెంట సెక్రటరీ రాఘవేందర్ టీఏలు లక్ష్మి తాజుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్ ఉన్నారు.

మెళకువలతో పైపులైను వేయడం సులువు

- మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్



నవతెలంగాణ-బిజినేపల్లి

సరైన మెళకువలు పాటిస్తూ పైపులైనులు వేయడం, సమస్యల పరిష్కారం సులువుగా ఉంటుందని మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి పైపులైన్ల సమస్యల పరిష్కారం, నీటి నాణ్యత ప్రమాణాల గుర్తింపు, చేతి పంపుల నిర్వహణ, సింగిల్ ఫేజ్ మోటర్ల నిర్వహణలో తరుచు ఎదురయ్యే సమస్యలు, మరమ్మతులు వంటి వాటిపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు పైపులైన్ల నిర్వహణ సమస్యల పరిష్కారానికి మార్గాలను వివరించారు. ప్రభుత్వం ప్రతి ఆవాసానికి రక్షిత మంచినీటిని అందించాలనే సంకల్పంతో మిషన్ భగీరథ ప్రోగ్రాంను తీసుకొచ్చిందని, అందుకు అనుగుణంగా వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించుకోవాలన్నారు. పైపులైనులలో లీకేజీలు, పైపులు పగలడం, పైపులైన్లను కలపడం, నూతన పైపులైన్లు వేసేట ప్పుడు తీసుకునే జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ మద్దిలేటి, గ్రామ మంచినీటి సహాయకులు భీమని రాము, కృష్ణయ్య, నరిగె రాములు తదితరులు ఉన్నారు.

దేవస్థాన అభివృద్ధికి విరాళం



నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని రంగాపూర్‌లో వెలిసిన శ్రీశైల ఉత్తర ద్వారంగా పేరు గాంచిన ఉమామహేశ్వరం దేవస్థానం అభివృద్ధికి హైదారాబాద్ వనస్థలిపురం ప్రాంతానికి చెందిన డాక్టర్ మధుమూర్తి, గాయత్రి దంపతులు బుధవారం ఉమామహేశ్వరం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం అభివృద్ధికి రూ.64 విరాళం అందజేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో కార్య నిర్వాహక అధికారి శ్రీనివాసరావు, పాలక మండలి డైరెక్టర్ పవన్,సైదులు, ఆలయ అధికారులు, అర్చకులు ఉన్నారు.

అంగన్వాడీలో కూలిపోయిన గుడ్ల సరఫరా



నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రంలో మొదటి సెంటర్‌లో కుళ్ళిపోయిన గుడ్లను సరఫరా చేస్తున్నారని మాజీ వార్డ్‌మెంబర్ పిట్టల రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రతివారం, ప్రతినెలా ఇచ్చినట్టుగానే గుడ్లు, పాలు, మురుకులు బుధవారం కూడా మా పిల్లలకు గుడ్లు ఇవ్వడంతో గుడ్లను ఉడకబెట్టి తీరాచూస్తే కుళ్ళిపోయి ఉండడంతో ఆవకయ్యామన్నారు. ఇదేంటని అంగన్వాడీ టీచర్‌ని ప్రశ్నించగా మేమమైన లోనికి పోయి చూసామా అక్కడి నుంచి పంపిస్తే మేము మీకు ఇచ్చామని లేనిపోని కబుర్లు చెప్పుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారం ఇదేనా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మండల జిల్లా అధికారుల స్పందించి సమస్యకు పరిష్కారం ఇవ్వాలని కోరారు.

శుద్ధమైన నీరు తాగితేనే ఉంటారు : ఎంపీఓ



నవతెలంగాణ-తాడూరు

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వాటర్‌మ్యాన్లకు నాలుగు రోజుల శిక్షణను ప్రారంభిచారు. అనంతరం ఎంపీఓ బ్రహ్మచారి మాట్లాడుతూ రోగం వచ్చిన తర్వాత మందులు వాడించి నయం చేసే డాక్టర్ల కన్నా రోగం రాకుండా మంచినీరు వలన గ్రామస్తులకు శుద్ధమైన మంచినీరును తాపుచున్న గ్రామంలోని వాటర్ మెన్స్ గొప్ప అన్నారు. నీటి ద్వారా వచ్చు వ్యాధులను తొలి దశలోనే అరికట్టి మంచినీరును అందించడంలో గ్రామంలోని పంపు డ్రైవర్లు మంచినీరు వదిలే గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులు గణనీయమైన పాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ శివకుమార్, టీఓటీలు రమేష్, కెమిస్ట్రీ వాహెద్, మైక్రో బయాలజిస్టులు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ఈఈ శ్రీధర్ రావు, డీఈ భరత సింహారెడ్డి, గ్రామ వాటర్ మెన్లు పాల్గొన్నారు.

దంపతుల దారుణ హత్య

- పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- గ్రామంలో విషాదఛాయలు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మనోహర్ రావు అనే వ్యక్తి రంగారెడ్డి జిల్లా కందుకూరు పీఎస్ పరిధిలోని కొత్తగూడా ఫామ్ హౌస్‌లో ముష్టిపల్లి గ్రామానికి చెందిన ఉషన్న శాంతమ్మలను వాచ్‌మెన్లుగా పెట్టుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. కాగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఫామ్ హౌస్‌లోకి ప్రవేశించి అతి దారుణంగా శాంతమ్మను గొంతు కోసి ఊస న్నను కత్తెలతో పొడిచి చంపినట్లు గ్రామస్తులు తెలిపారు. ముష్టిపల్లి గ్రామంలోని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సంఘటన స్థలానికి వెళ్లారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కంటి పరీక్ష కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కందనూలు

డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం రూమ్ నంబర్ 102, పాత కలెక్టర్ కార్యాలయంలో కంటి పరీక్ష సెంటర్ (తెలంగాణా కంటి వెలుగు కేంద్రం) డా.స్వరాజ్య లక్ష్మి జిల్లా వైద్యాధికారి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించి 12 మంది పేషెంట్స్‌ను లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి ఐఓఎల్ ఆపరేషన్ కొరకు పంపించారు. ఈ సందర్భంగా డా.స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ప్రతి బుధ, శుక్రవారం ఉచితంగా కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్న వారికి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని, అవసరం ఉన్న వారు సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.వెంకట్ దాస్, డా.శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్, నర్సింహా హెల్త్ ఎడ్యుకేటర్, రాపోల్ శ్రీనివాస్, బావండ్ల వెంకటేష్ నేత్రధికారి, వీరమళ్ళ వెంకటస్వామి నేత్రధికారి, రమేష్ రెడ్డి హెల్త్ అసిస్టెంట్, కుమార్ ఫార్మసిస్ట్, సురేష్ ఫార్మసిస్ట్, బాలాజీ నేత్రధికారి, సుకుమ రెడ్డి ప్రకాష్, కళ్యాణ్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ పాల్గొన్నారు.

రుణాల మంజూరులో బ్యాంకర్ల నిర్లక్ష్యం

- ఏడాదిన్నర నుంచి లబ్ధిదారుల ఎదురు చూపు



నవతెలంగాణ-అచ్చంపేట

షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువత చెడు దారి పట్టకుండా స్వయంగా ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువకులకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరుగుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్‌కు పాడి గేదెల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. సబ్సిడీ ఒక లక్ష 40వేలు, బ్యాంకు లోన్ రూ.60వేలు మొత్తం రూ.2 లక్షలకు లబ్ధిదారులకు ఇవ్వాల్సిఉంది. గత ఏడాది సబ్సిడీ ఒక లక్ష 40వేలు దరఖాస్తు చేస్తున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జమ చేసింది. బ్యాంకు అధికారులు రుణాలను గ్రౌండ్ చేయకుండా లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి వనపర్తి జిల్లా యాంకర్ల సమావేశంలో వ్యక్తం చేశారు. బ్యాంక్ అధికారులు విధానాలు మార్చుకోవాలని గుర్తించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఉందని బ్యాంకు అధికారులు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను గ్రౌండ్ చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ డబ్బులను లబ్ధిదారులు తీసుకోకుండా అకౌంట్లను బ్యాంక్ అధికారులు హోల్డ్‌లో పెట్టారు. ఈ విషయంపై జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా కొన్ని వందల మంది లబ్ధిదారులు సబ్సిడీ రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఉప్పునుంతల మండలంలో 15 మంది లబ్ధిదారులు సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. ఉప్పునుంతల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ అసిస్టెం ట్ సబ్సిడీ రుణాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను గ్రౌండ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎమ్మెల్యేలు బ్యాంక్ అధికారులతో సమీక్ష నిర్వహించాలి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేయడం కారణంగా వందల మంది లబ్ధిదారులు నిరాశతో ఉన్నారు. ఉప్పునుంతల మండలంలో 20మంది, బల్మూరు మండలంలో 18 మంది, ప్రతి మండలంలో 30 మందిపైగా లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలను గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు కూడా చేశారు. కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ సమక్షంలో అన్ని బ్యాంకు ల అధికారులతో ఎమ్మెల్యేలు సమీక్ష సమావేశం నిర్వహించాలని బాధిత లబ్ధిదారులు కోరుతున్నారు.

గ్రామాలకు, తండాలకు బీటీ రోడ్ సౌకర్యం కల్పిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- పంచాయతీరాజ్ రోడ్లకు రూ.15కోట్లు

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి మారుమూల పల్లెకు బీటి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మాట్లాడారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన గ్రామీణ రోడ్లను బీటి రోడ్లుగా మార్చడానికి జీవో నెంబర్ 565 ద్వారా ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఉప్పునుంతల నుండి పలకపల్లి వరకు రూ.4 కోట్ల 50 లక్షలు, కన్య తండా నుంచి ఐనల్ వరకు రూ.2 కోట్ల 50 లక్షలు, అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ తండా రోడ్డుకు రూ.2 కోట్ల 50 లక్షలు, అదేవిధంగా రోడ్ల భవనాల శాఖకు సంబంధించి సర్వారెడ్డిపల్లి నుంచి కల్వకుర్తి హైవే రోడ్డు వరకు రూ.36 కోట్లు, శ్రీశైలం హైవే కొండారెడ్డిపల్లి స్టేజి నుండి పోల్కంపల్లి వరకు రూ.16 కోట్లు, ఉల్పర మొల్గర డిండి రివర్‌పైన బ్రిడ్జి నిర్మాణానికి రూ.37 కోట్లు, ఎంఆర్ఆర్ మరో రూ. 20 కోట్లు, మొత్తం రూ.150 కోట్ల విలువ చేసే రోడ్లు నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాకు పల్లెకు బీటి రోడ్ల నిర్మాణం కానుందన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి సహకారంతో మద్దిమడుగు, మారడుగు, మాదేపూర్, ఐనోల్ గ్రామాలలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్స్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. అదేవిధంగా వెల్టూరు, సిద్ధాపూర్, ఎల్లమ్మ రంగాపూర్, అంబటిపల్లి గ్రామాలలో నూతనంగా బ్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అచ్చంపేట అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట అనంతరెడ్డి, అంతటి మల్లేష్, లోక్యా నాయక్, తదితరులున్నారు.



జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎం.దశరథం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో నాగేంద్రంకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల గత మూడు, నాలుగు నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతూ జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెకాడితే గానీ డొక్కాడని కార్మికుల వేతనాలు చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటగా బోడి మల్లన్న అనే చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. పండుగ పూట కూడా జీతాలు రాక అప్పుల బాధతో పండుగలు జరుపుకున్నారని, కనీసం కొత్త బట్టలు ఇప్పించని స్థితిలో దసరా పండుగను జరుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం రూ.10 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణిస్తే దాన సంస్కరణ కోసం రూ.30 వేలు ఇచ్చి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కార్మికులను హర్మినేట్ చేయాలన్నారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించే తమ హక్కులను సాధించుకోవాలని ఆయన కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. పెండింగ్ ఉన్న జీతాలను వెంటనే చెల్లించని యెడల పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాలస్వామి, మండల ఉపాధ్యక్షులు సిద్దయ్య, రాజేందర్, రాంబాబు గౌడ్, సీఐటీయూ నాయకులు లక్ష్మమ్మ, లక్ష్మి, వెంకటయ్య, ఎల్లమ్మ, మల్లయ్య, బాచారం మాషన్న తదితరులు పాల్గొన్నారు.

దళితులపైన దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి : కేవీపీస్



నవతెలంగాణ-తాడూరు

దళితులపై దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పాపగల్ గ్రామంలో దళితులపై దాడి చేసిన పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టాలని బుధవారం కేవీపీస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా జమ్మికాడికి ఊరేగింపులో సందర్భంగా డీజే పెట్టి వారు నృత్యాలు చేస్తుండగా దళిత మాదిగ శ్రీశైలంకూ ఫిట్స్ రాగా అనారోగ్యానికి గురైతే వెహికల్ ద్వారా ఆస్పత్రికి తీసుకెళ్తున్న దళిత రమేష్, బాలరాజ్, సురేష్, శ్రీశైలంలు కాసేపు డీజే బంద్ చేసి మా వెహికల్‌కు దారివ్వండి అర్జెంట్‌గా ఆస్పత్రికి వెళ్ళాలని అగ్రవర్ణాలను అడిగితే వారు దారివ్వకుండా దళితులను ఇబ్బంది పెట్టిన వారిపై చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కంప్యూటర్ యుగంలో కూడా ఇంకా అంటరానితనం కొనసాగడం చాలా దారుణమన్నారు. గ్రామాలలో నేటికీ వివిధ రూపంలో వివక్షత కొనసాగుతుందన్నారు. గ్రామాలలో దళిత యువకులు చైతన్య కావడంతోనే కొంతమంది అగ్రవర్ణ, అధిపత్య కులాలు జీర్ణించుకోలేక దళితులపై దాడులు, దౌర్జన్యాలను వెంటనే అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పాపగల్‌లో దళిత యువకులతో కలిపి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మహేష్, రాజు, మాసన్న, రాములు, భీమయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి : ఎంఈఓ





నవతెలంగాణ-తెలకపల్లి

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తు అభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి సి.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో ఇటీవల నూతనంగా ఎంపికైన 13మంది నూతన ఉపాధ్యాయులకు నియామాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు పాఠశాలలకు పోయిన తరువాత విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేదే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులతో పాటు ఎంఆర్సీ సిబ్బంది వెంకటేష్, కాశీనాథ్, రేనయ్య, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : 2024 డీఎస్సీ నియామకం ద్వారా మండలానికి కేటాయించబడి నూతనంగా ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించిన 19 మంది ఉపాధ్యాయులకు తమకు కేటాయించబడ్డ పాఠశాలలో చేరడానికి మండల ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తమవంతు కర్తవ్యంగా భావించి విద్యార్థులకు చక్కటి బోధన చేసి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలన్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో, వృత్తిపరంగా న్యాయపరమైన ఏ సమస్యలున్న పీఆర్‌టీయూ సంఘం ముందుండి ఆ సమస్యలను పరిష్కరించి ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటుందన్నారు. నూతన ఉపాధ్యాయులు వృత్తిపరంగా అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజయ్య, అనంత ప్రవీణ్ రెడ్డి, కడ్తల పరమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిప్రకాష్ రెడ్డి, శివుడు, నూతన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. కళాశాలల బంద్‌తో పేద విద్యార్థుల చదువులకు నష్టం కలుగుతుందని వారు గుర్తు చేశారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. తక్షణమే ఫీజులు విడుదల చేయకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, నిరసనలు తప్పవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మూడు భాషల్లో వ్యాసరచన పోటీలు : ఎస్పీ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం - అక్టోబర్ 21' సందర్భంగా జిల్లా లోని విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొనాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో పోలీసు అమరవీరుల దినం సందర్భంగా 'సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో నా పాత్ర' అని అంశంపై తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలను గూగుల్ ఫామ్‌లో నిర్వహించనున్నామని, జిల్లాలో ఉన్న విద్యార్థులు, సాధారణ ప్రజలు ఐతే షార్ట్ ఫిలిమ్స్‌తో పాటు ఫోటోగ్రఫీ తయారు చేసి పోటీలో పాల్గొనాలని సూచించారు. ఈ వ్యాసరచన పోటీలకు జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు సాధారణ పౌరులు పాల్గొనాలన్నారు. రాయబడిన వ్యాసాలను గూగుల్ ఫామ్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని, అప్‌లోడ్ చేసిన వారిలో ఎవరిది బెటర్‌గా ఉందో ఎంపిక చేసి వాళ్లకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాసరచన పోటీలకు రాసిన వ్యాసాలను అక్టోబర్ 27 వరకు ఎప్పుడైనా పూర్తి చేసి సూచిం చిన గూగుల్ ఫామ్‌లో అప్‌లోడ్ చేయాలని ఎస్పీ తెలిపారు.

నూతన ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభం



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మండలం పెద్ద ముద్దనూరు గ్రామంలో నూతన ముదిరాజ్ సంఘం భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కుచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ముదిరాజ్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజులను ప్రభుత్వ తరపున రాజకీయంగా, ఆర్థికంగా బలపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అండగా ప్రభుత్వ తరపున నేను ఉన్నానని వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తరపున వచ్చే పథకాలు, రాయితీలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా, నాణ్యమైన చేప పిల్లల సీడ్‌ను పంపిణీ చేసే విధంగా అధికారులు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు, సంబధిత అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పంట పొలాలు కాపాడాలని డీఈకి వినతి



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి, లింగారెడ్డిపల్లి గ్రామాల మీదుగా వెళ్తున్న కల్వకుర్తి ఎత్తిపోతల పథకం డీ-82 ప్యాకేజ్ నెంబర్ 29 కాల్వ పలుమార్లు తెగి రైతుల పొలాల్లో నీరు నిలిచి పంటలు దెబ్బతింటున్నాయని కాలువకు మరమత్తులు చేపట్టి రైతుల పొలాలు కాపాడాలని నీటిపారుదల డీఈ సమ్మయ్యకు బుధవారం గ్రామ రైతులు వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా కాలువపై రైతు వెళ్లేందుకు వంతెనల నిర్మాణం లేకపోవడంతో రైతులు తాత్కాలిక నిర్మించుకున్న అడ్డు కట్టల వల్లనే కేఎల్ఐ కాలువ పలుమార్లు తెగడం జరుగుతుందని అధికారులు స్పందిం చి వెంటనే కాల్వ మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతులు కోరారు. గత 15 రోజుల కిందట మండల కేంద్రంలోని లచ్చపురం వద్ద కాల్వకు గండిపడి నీరంతా పంట పొలాల్లోకి నీరంతా చేరి పంట పొలాల పూర్తిగా దెబ్బ తిన్నాయని, మరోసారి మంగళవారం కాలువ ద్వారా నీరు ఎక్కువ రావడంతో పోతపల్లి గ్రామ శివారులో మరో సారి కట్ట తెగిపోయి రైతుల పంట పొలాలలోకి నీళ్లు రావడంతో ఇసుక మేటలు ఏర్పడయని రైతులు వాపోయారు. అధికారులు అప్రమత్తంగా ఉండి కాల్వ మరవత్తు పనులు చేపడి తే రైతుల ఇబ్బందులు తొలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తగుల్ల కొండల్ యాదవ్, ఉడుత శ్రీశైలం, ఉడత బాలస్వామి, ఉడుత శివ, ఉడుత శివ, ఉడుత మల్లేష్, జబ్బు ఎల్లయ్య, ఉడుత వీరయ్య ఉడుత అమృతయ్య ఉన్నారు.

నవతెలంగాణ

నవ్య తెలుగు దినపత్రిక

4

నారాయణపేట

గురువారం | అక్టోబర్ 17, 2024 | www.navatelangana.com

'ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి'



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి, జిల్లా జనరల్ ఆస్పత్రిని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టిన జెడ్ చొంగ్తు బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. డాక్టర్లు ఎల్లవేళలా ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించారు. ఫార్మసీలో పని చేసే వారి విద్యార్హతలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మందులు అందుబాటులో ఉండేటట్టు చూడాలని అన్నారు.ఆసు పత్రిలో పర్యటించారు. ఆస్పత్రి మొదటి అంతస్తులో పర్యటిస్తూ పైన చెత్తు భాగం ఊడిపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, డీఎంహెచ్ఓ డాక్టర్ కే.సౌభాగ్య లక్ష్మి, వైద్యులు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టరాదు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుం టామని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎస్పీ మాట్లాడుతూ రాజకీయం గాను, కుల, మత, ప్రాంతీయం గాను ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన పేస్ బూక్, ట్విటర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్‌నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపై ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఏషియన్ నెట్ బాల్ చాంపియన్షిప్ టెక్నికల్ ఆఫీసర్‌గా డాక్టర్ రామ్మోహన్ గౌడ్



నవతెలంగాణ - ధన్వాడ

ధన్వాడకు చెందిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ మాధారం రామ్మోహన్ గౌడ్ బెంగుళూరులో జరుగనున్న 13వ అంతర్జాతీయ స్థాయి ఉమెన్స్ ఏషియన్ నెట్ బాల్ చాంపియన్షిప్ పోటీలకు టెక్నికల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాకు వివరాలు తెలిపారు. ఈ నెల 17 నుండి 27 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు లోని కోరమాండల్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. తన నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు విక్రమాదిత్య రెడ్డి, ట్రెజరర్ సోహెల్ రెహమాన్ ఖాన్, కార్యదర్శి ఖాజా, కొండాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ ఎం.రాజారాంకు కృతజ్ఞతలు తెలిపారు. రామ్మోహన్ గౌడ్ నియామకం పట్ల ధన్వాడ గ్రామ పెద్దలు, సహచరులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి : బీకేఎస్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వం సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. రైతులు తాము పండించిన పత్తిని బయట అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. అందుకోసం వెంటనే సీసీఐ ద్వారా కొనుగోలు ప్రారంభించాలని, సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కానందున ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర తక్కువ ధరకు రైతులు పత్తిని అమ్ముకుంటున్నారు. రైతులు బయట పత్తి విక్రయించడం వలన నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి సీసీఐ ద్వారా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని కోరారు. మార్కెటింగ్ డీఎంఓతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి, శాసముల బాలప్ప, అనంత రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు తంగ్ విశ్వనాథ్ రెడ్డి, బాపనపల్లి రాము, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, లక్ష్మప్ప, బుగ్గప్ప, తదితర రైతులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విదేశీ విద్యానిధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

- **జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి :**

నవతెలంగాణ - నారాయణపేట

పేట జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థినీ-విద్యార్థులు అంబేడ్కర్ విదేశి విద్యానిధికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 29 వరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడిసిన్, ఇంజినీరింగ్, ఫార్మసి, నర్సింగ్, సైన్స్, హుమానటీస్ తదితర కోర్సులు పూర్తిచేసిన వారు పై చదువులు విదేశాలలో చదువకోరే విద్యార్థినీ-విద్యార్థులు దరఖాస్తులు నేరుగా **e-paass** వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, దఖాస్తుదారులు కుటుంబ ఆదాయం రూ.5 లక్షలకు మించకుండా వయస్సు 35 సంవత్సరాలలోపు ఉండాలని, ఈ పథకం కుటుంబంలో ఒకరికి మాత్రమేనని డిగ్రీ పరీక్షలో 60శాతం మార్కులు కలిగి ఉండాలని, గుర్తింపు పొందిన విదేశీ విశ్వవిద్యాలయంలో అడ్మిషన్ పొంది ఉండాలని, **GRE, GMAT, TOFEL, IELTS** నందు 60శాతం మార్కులు కలిగిన వారు అర్హులని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నర్వ

మండల కేంద్రంలోని పీఏసీఎస్ నందు ఉదయం 10:30గంటలకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం అనంతరం మండల కేంద్రంలో నిర్మించిన వాల్మీకి కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించడం జరుగుతుంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరవుతున్నారు. కాబట్టి జిల్లా, మండల, గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళ, కిసాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, రైతు సంఘాల నాయకులు, రైతులు, సీనియర్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎస్పీని కలిసిన కోస్గి ఎస్సై



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో బుధవారం కోస్గి నూతన ఎస్‌హెచ్ఓ ఎస్ఐగా కె.బాల్‌రాజ్ బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. కోస్గి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం శాంతి భద్రతను కాపాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ సూచించారు.

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - క్రిష్ణా

మండల పరిధిలోని హిందూపూరు గ్రామ శివారులోని మహిళ సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ, భీమ నది పరివాహక గ్రామంలో రైతులు కష్టపడి పండించిన పంటలను కర్ణాటక రాష్ట్రం రాయచురు జిల్లా కేంద్రం దళారుల చేతులో మోసపోకుండా, ఉండేందుకు ప్రభుత్వం మహిళ సంఘాలు, ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటల్‌కు రూ.2,320, బి-గ్రేడ్ వరి క్వింటల్‌కు రూ.2,300, కొనుగోలు చేస్తూ, ప్రతి క్వింటలకు రూ.500 బోనస్ కూడా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిదంగా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య డీఎస్ఓ సుదర్శన్, మండలం తహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీఓ జనాయ్య, వ్యవసాయ శాఖ మండల అధికారులు సుదర్శన్ గౌడ్, ఏపీఎం బస్వరాజ్, మాజీ ఎంపీపీ పూర్ణిమ, మహిళ సంఘం అధ్యక్షులు మారెమ్మ ప్రధాన కార్యదర్శి దేవమ్మ, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ గౌడ్, మహాదేవ్, సింగల్ విండో డైరక్టర్ సోమశేఖర్ గౌడ్, విజయప్ప గౌడ, నాయకులు కృష్ణమూర్తి, వాకిటి నారాయణ, శంకర్ గౌడ, నాగప్ప, సంతోష్ శెట్టి, నాగరాజ్ గౌడ, రాకేష్, ప్రభాకర్ రెడ్డి, బొల్లా వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలి..

సీసీ కెమెరాలను ప్రతి గ్రామ కూడలిలో ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలం పరిధి లోని కున్సి గ్రామంలో గ్రామస్తులు సహకారంతో రూ.60 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను స్విచ్ బోర్డు బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోజు రోజుకు పెరుగుతున్నా నేరాలు, దొంగతనాలు, తదితర అఘాయిత్యాలు జరగకుండా నిరోధించడానికి సీసీ కెమెరాలు గ్రామ పోలీస్‌గా పనిచేస్తాయని, ప్రస్తుతం నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలో నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గ్రామస్తులు శాలువ పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ ఆంజనేయ గౌడ్, రాజప్ప గౌడ, సోమశేఖర్ గౌడ్, నాగేంద్ర, పిట్టల సిద్దప్ప, శివరాజప్ప సౌకర్, నల్లె నర్సప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆస్పత్రి కొరకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే ..

మండలం కేంద్రంలోని పది పడకల ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణం కోసం, స్థలాన్ని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బుధవారం పరిశీలించారు. బడగూ బలహీన వర్గాల ప్రజలు అత్యవసర సమయంలో కర్ణాటక రాష్ట్రం రాయచురు జిల్లా ప్రయివేట్ వాహనంలో వెళ్ళి చికిత్స చేయించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు, పడుతున్న విషయం దృష్టిలో పెట్టుకుని పది పడకల అస్పత్రి నిర్మాణం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.

అందులో భాగంగానే స్థలం పరిశీలన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగులు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే.

మక్తల్ : పౌర సరఫరాల సంస్థ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వమన్నారు. ఆ నాడు రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ, ఈ నాడు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికే సాధ్యమన్నారు. నేడు ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా వరి సన్న రకాలకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు క్వింటాల్‌కు రూ.500 బొనస్‌ను కూడా అందించనున్నామని తెలిపారు. అధికారులు ఎలాంటి తప్పిదాలు జరగకుండా రైతులకు సరిపడ సంచులను అందించి, వారి అకౌంట్‌లో త్వరగా డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి



నవతెలంగాణ - మక్తల్

మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నరేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్ పాల్గొని ప్రసంగిస్తూ మండల పరిధిలో 130కి పైగా గ్రామపంచాయతీ కార్మికులు పని చేస్తున్నారన్నారు. కార్మికులకు సేఫ్టకిట్స్ ఇవ్వడం లేదన్నారు. రెండు నెలలు వేతనాలు పెండింగ్‌లో పెట్టుకుని కార్మికులతో పని చేయించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు చేతులు బట్టలు, ప్రతినెల సబ్బులు, నూనెలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

మురికి పనులు చేసే కార్మికులకు క్రిమి కీటకాలు సోకి రోగాల బారిన పడుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ అధికారుల పరిపాలన సందర్భాలలో గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాన్ని ముందుకు నడపడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నా రు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించని యెడల కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మల్లేష్, రాము, నరసిం హులు, వెంకటయ్య, చంద్రప్ప, నబి, రామచంద్ర ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, కమ్యూనల్ గొడవలకు వెళ్లరాదని, సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టరాదని, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై మక్తల్ పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడ్డికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్‌లు వచ్చినాయి అని, తక్కువ రేట్‌కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదని, మొబైల్ ఫోన్‌లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రజలు అనుకోకుం డా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు, లేదా డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శంకరయ్య, శంకర్ నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

ఐటిఐ కొత్త కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ



- **జిల్లా కార్మిక అధికారి మహేష్ కుమార్**

నవ తెలంగాణ - నారాయణపేట

తెలంగాణ భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల సంక్షేమ బోర్డు సహకారంతో 10వ తరగతి పాసైన యువ భవన నిర్మాణ కార్మికులకు, భవన నిర్మాణ కార్మికుల పిల్లలకు ఐటిఐ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నారాయణపేట జిల్లా లేబర్ కార్మిక శాఖ అధికారి మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలో నిర్మాణ పనులలో ఉన్న కార్మికుల దగ్గరికి వెళ్లి కార్మిక శాఖ అధికారి కార్మికులకు ఐటిఐలో చేరేందుకు చైతన్యం కలిగించారు.

10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన, భవన నిర్మాణ, ఇతర నిర్మాణ సంక్షేమ మండలి నందు గుర్తింపు కార్డు పొందిన భవన నిర్మాణ యువ కార్మికులు లేదా వారి పిల్లలకు ఐటిఐలో మ్యాన్ ఫ్యాక్చరింగ్ ప్రాసెస్, పారిశ్రామిక రోబోటిక్ తయారీ పద్దతులు, డిజిటల్ ఆర్టిసన, బెసిక్ డిజైనర్, సీఎన్‌సీ మిచినింగ్ తదితర కోర్స్ లలో ప్రవేశానికి ఈనెల 19 వరకు దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు. అర్హత పొందిన వారికి తెలంగాణ భవన, ఇతర నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా ఫీజు చెల్లింపబడున న్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు.

నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికిన తపస్



నవ తెలంగాణ - ఊట్కూర్

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించినటువంటి డీఎస్సీ పరీక్షలో సెలెక్ట్ అయి నూతనంగా ఆర్డర్ పొందినటువంటి ఉపాధ్యాయులకు మండల కేంద్రమైన ఊట్కూర్ లోని మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ రామచంద్రచారి చేతుల మీదుగా జైనింగ్ ఆర్డర్‌ను తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసిన సహాయ సహకారాలు అందించారు. మండలంలో మొత్తం ఎస్జీటీలుగా 14 మంది, స్కూల్ అసిస్టెంట్లుగా ముగ్గురు, లాంగ్వేజ్ పండితులుగా ముగ్గురు, మొత్తం 20 మంది జాయిన్ అయ్యారు.ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి బణేష్, పృథ్వీరాజ్, కిరణ్, అంబికా, లక్ష్మి, స్రవంతి, మంజుల, తదితరులు స్వాగతం పలికారు.

క్రిష్ణా : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయ భర్తీలలో మండల పరిధిలోని కన్నడ మీడియం పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించారు. ఈ సందర్భంగా బుధవారం ప్రాథమిక ఉన్నత పాఠశాల తంగడిగి గ్రామానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులు ఇమామ, జ్యోతి, కాసింలను గ్రామస్తులు శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామానికి వచ్చిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు సమాజంలో ఏ విధంగా క్రమశిక్షణతో బ్రతకాలో నేర్పించాలని సూచించారు.

ఈ పోటీ ప్రపం చంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితప పలికా రు. అదేవిధంగా నూతన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మాకు ఈ పాఠశాలకు కేటాయించడం ఎంతో అదృష్టంగా భావించి విద్యార్థులను విద్యాబుద్ధులతో పాటు ప్రపంచానికి పోటీపడే విధంగా విద్య బోధన చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విరుపాక్షప్ప, అనిల్ కుమార్, కర్ణాటక రాష్ట్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు కావలి ఆంజనేయ, గ్రామస్తులు హనుమంతరాయ గౌడ, బీరప్ప, శరణప్ప, చాంద్ పాషా, రజ్జి పాషా, బావ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలిటుకుంటూ టీకాలు అవసరం

నవ తెలంగాణ - వెల్దండ



పశువులకు సీజనల్ పరంగా వచ్చే వ్యాధుల నివారణకు గాలికుంటు టీకాల అవసరమని ఇంచార్జీ పశువైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. బుధవారం వెల్దండ మండలంలో అజిలాపూర్, తిమ్మనోనిపెల్లి, బుడ్డోనిపల్లి గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమానికి సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న, రియాజ్, నరసింహ, శ్రీను, తిరుపతయ్య, మొగులయ్య, బాలు, సాయిబాబా, విజయేందర్ , రైతులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

నవతెలంగాణ-పెంట్లవెల్లి



మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గత మూడు రోజుల నుంచి వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు రాముడు, బాలయ్య, శ్రీనివాసులు, ప్రవీణ్, ఆంజనేయులు, వాసుదేవుడు, సాయిబాబు రెడ్డి, శ్రీనివాసులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అక్టోబర్ 21,22,23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిలాలో జరిగే ఐద్వా రాష్ట్ర 4 వ మహా సభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద కోరారు. బుధవారం మహాసభలకు సంబంధించి పోస్టర్లను గద్వాల జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహిళ హక్కుల సాధన కోసం, మహిళ రక్షణ కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ.. తెలంగాణ రాష్ట్ర ములో అతి పెద్ద సంఘంగా ముందుకు సాగుతూ మహిళా అభ్యనతి కోసం కృషి చేస్తున్నామన్నారు. అక్టోబర్ 21,22,23 మూ డు రోజులు పాటు కొత్త గూడెం,భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లో ఐద్వా రాష్ట్ర 4 వ మహా సభలు జరుగుతున్నాయని, 21 వ తేది రోజు ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి బృందకరత్ మాజీ రాజ్య సభ సభ్యురాలు, ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో మహిళలు పెద్దమొత్తంలో తరలివచ్చి రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నమ్మ, జయలక్ష్మి, ఐద్వా నాయ కులు దివ్య, దేవిక, సరోజ, వెంకటేశ్వరి, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కలిసిన..

ఎన్ హెచ్ పీఎస్ జిల్లా చైర్మన్



నవతెలంగాణ- ధరూర్

వనపర్తి జిల్లాలోని విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిరంజన్ రెడ్డిని బుధవారం ఆయన స్వగృహంలో జోగులాంబ గద్వాల నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ రెడ్డి , నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఎం ఆర్ సీ భవనంలో నూతనంగా డీఎస్సీ ఎంపికైన వారికి గట్టు మండలంలోనికి 18 మంది ఉపాధ్యాయులను కేటాయించినట్లు గట్టు ఎంఈఓ నల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు ఇచ్చిన బాధ్యతను మీరు సక్రమంగా నిర్వహించాలని సూచించారు . అంతేకాకుండా ప్రతిరోజు నియమ,నిబంధనలు పాటించాలన్నారు. 18 మంది ఉపాధ్యాయులు రిపోర్ట్‌లో అందజేసి వారిని విధుల్లోకి వెళ్లాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన డీఎస్ అభ్యర్థులు , సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సేవ పథకాలకు ఎంపిక

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

2024 సంవత్సరంనకు గాను రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ లోని వివిధ విభాగాలలో పోలీస్ విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఉత్కృష్ట, అతి - ఉత్కృష్ట సేవ పతకాలకు ఎంపిక చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి వివిధ హోదాలో ఉన్న అధికారులు వారి విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్కృష్ట. అతి- ఉత్కృష్ట సేవ పతకానికి ఎంపికైనట్లు ఎస్పీ టీ శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు.

అతి - ఉత్కృష్ట సేవ పతకానికి ఎంపికైన అధికారులు

ఏ. అరుణ ఎస్సై - సీసీఎస్, జోగుళాంబ గద్వాల, ఎం. సైలజ, ఎస్ఐ, సీసీఎస్, జోగుళాంబ గద్వాల్ . జీ సుంకన్ బాబు, హెచ్‌సీ 95 , శాంతి నగర్ పోలీస్ స్టేషన్, నిజాముద్దీన్, హెచ్‌జీ -19 , గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్. ఉత్కృష్ట సేవ పతకానికి ఎంపికైన పోలీస్ అధికారులు. జీ. రవి బాబు, సీఐ అలంపూర్. టీ. వెంకట్ రెడ్డి, ఏఆర్‌హెచ్‌సీ2785 పోలీస్ సాయుధ దళ కార్యాలయం.వై. జమ్మన్న, ఏఆర్‌హెచ్‌సీ -2823, పోలీస్ సాయుధ దళ కార్యాలయం. ఏ. రేఖ రెడ్డి, పీసీ -1941 మనో పాడ్ పోలీస్ స్టేషన్. ఖలీల్ ,ఏఆం పీసీ -106, పోలీస్ సాయుధ దళ కార్యాలయం . జె. చెన్న కేశవులు, పీసీ-601, శాంతి నగర్ పోలీస్ స్టేషన్,టీ.శ్రీనివాసులు, హెచ్‌జీ -439, పోలీస్ సాయుధ దళ కార్యాలయంకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా నుంచి ఉత్కృష్ట, అతి- ఉత్కృష్ట సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందించారు. విధి నిర్వ హణను బాధ్యతా తో నిర్వహించిన వారికి డిపార్ట్మెంట్ లో తగిన గుర్తింపు తప్పక లభిస్తుందని, జిల్లా పోలీస్ యంత్రాంగం అంత కూడా తమ విధులను బా ధ్యతగా నిర్వర్తించి మరింతగా ప్రజల మన్ననలు పొందుతారని ఆకాంక్షించారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ - గట్టు

హైదరాబాద్ లో అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో జరుగు పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో విద్యార్థిలోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా కోరారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో "50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 78 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో పేదలకు నాణ్యమైన కామన్ విద్యా విధానాన్ని అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పాలకులు హై స్కూల్ నుంచి యూనివర్సిటీల స్థాయి వరకు విద్యను ప్రైవేట్ కార్పొరేట్ సామ్రాజ్యవాద పెట్టుబడిదారులకు కట్టబెట్టడం వలన విద్యారంగం పూర్తిగా వ్యాపారమయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 50 ఏళ్ల నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య, సమ సమాజ స్థాపన ధ్యేయంగా పీడీఎస్‌యూ ఉద్యమిస్తుందని అన్నారు. హైదరాబాదులో జరిగే 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో 50 ఏళ్ల విద్యార్థి ఉద్య మాన్ని సమీక్షించి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో నూతన ఉత్తే జంతో భవిష్యత్ విద్యారంగ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున సంఘటి తంగా విద్యార్థి ఉద్యమాలను నిర్వహిస్తామన్నారు.కార్యక్రమములో గట్టు మండల అధ్యక్షులు రామిరెడ్డి,జ్యోతి, ఇందిరా, రాజు, భారత్, రాము, నల్లారెడ్డి, భీమేష్ పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన..

వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శిలామంటపంలో వాల్మీకి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాల్లో బాగంగా రెండవ రోజు బుధవారం హోమాలు నిర్వహించారు. ఉదయం ఆవాహిత దేవతా హోమంలు, గణపతి, పురుషసూక్త, మన్యు, పవమాన, శ్రీసూక్త, రామా యణసూక్త హోమాలు జరిగాయి. సాయంత్రం దీక్షహోమం, గ్రామోత్సవం, మహా స్నపనము, శయ్యాదివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం నిర్వహించారు.అనంతరం మహా మంగళహారతి, సప్తి,తీర్థప్రసాదముల వితరణ జరిగాయి. రేపు వాల్మీకి విగ్రహ ప్రతిష్ట గురువారం పౌర్ణమి ఉదయం 5.05 గంటలకు రోహిణి నక్షత్రయుక్త మందు వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠలు, నేత్రోన్మీలనం, ప్రాణ ప్రతిష్ఠ జ్వాలాదర్శనం, గోదర్శనం, కుంభం, బలిహరణం పూర్ణాహుతి, ఆశీర్వచనం కార్యక్రమాల అనంతరం అన్నదానం, ప్రతిరోజు వాల్మీకి రామాయణ పారా యణం, ప్రవచ నములు, భజనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలిపారు. ఈ కార్యక్ర మంలో రమేష్ చారి, ప్రసన్న చారి, ప్రాణేష్, రవి, హర్ష, వెంకో బారావు, చంద్రశేఖర రావు, చక్రధర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దేవాలయం చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, వాల్మీకి పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వామివారి ఆలయంలో.. బహిరంగ వేలం



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని కేటీదొడ్డి మండలంలో బుధవారం పాగుంట వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు టెంకాయలు, లడ్డూ, మిఠాయిల వస్తువులపై వేలం వేశారు. టెంకాయల వేలం రూ. 8,30,000 లకు వెంకటాపురం గ్రామం. కేటీదొడ్డి మండలంకు చెందిన సంజీవులు దక్కించుకున్నారు. లడ్డూ వేలం రూ . 1,10,000 లకు నాగ రాజు గౌడ్ కర్ణాటక రాష్ట్రంకు చెందిన వ్యక్తి దక్కించు కున్నారు. మిఠాయి దుకాణం వేలం రూ . 2,50,000 లకు శరణప్ప కర్ణాటక రాష్ట్రం వెలం దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ,ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి , దేవాలయ ఈవో పురేందర్ కుమార్ , దేవాలయ పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న లే - అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్.ఆర్.ఎస్.)దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధి కారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను మున్సిపాలిటీల వారీగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి మున్సిపల్ పరిధిలో రోజుకు కనీసం 15 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన సమయంలో ప్రభుత్వ భూమి, కోర్టు కేసులు, చెరువులు, కుంటల పరిధిలో ఉన్న భూ ముల అంశాలను ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించు కావాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా తగిన మార్గదర్శకాలను పాటిస్తూ, సమగ్ర సమన్వయంతో సంబంధిత శాఖ అధికారులు విచారణ నిర్వహించి దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. చేపట్టిన పనులను ప్రతిరోజు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్ శాఖ ఏఈలు, రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.





బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి ..

కొత్తగా నియామకమైన ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో డీ.ఎస్.సీ-2024 ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ అనంతరం నియామక పత్రాలను బుధవారం కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో డీ.ఎస్.సీ-20 24లో కొత్తగా నియమితులైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీ లకు నియామక పత్రాలు కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియమితులైన ఉపాధ్యా యులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగారావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ ,విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వడ్డేపల్లి మండలం శాంతినగర్ మున్సిపాలిటీలోని పీకే కాంప్లెక్స్ లో బుధవారం బీఆర్ఎస్వీ నాయకులు గడ్డం భరత్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాటాడారు. ప్రైవేటు కాలేజీల యాజ మాన్యాన్ని రోడ్ల మీదకు తీసుకువచ్చే దుస్థితిని కాం గ్రెస్ ప్రభుత్వం కల్పించడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం రాష్ట్ర ంలో విద్య వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిం దన్నారు. గురుకులాల విద్యార్థులు దసరా సెల వులను ముగించుకొని పాఠశాలలకు వెళ్తే అక్కడ అద్దె కు ఇచ్చిన యాజమాన్యాలు వారి అద్దె భవ నాలకు తాళాలు వేశారని, మాకు ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తేనే తాళాలను తీస్తామని విద్యా ర్థులతో చెప్పడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన 1022 గురుకులాలలో మౌలిక వసతులు కల్పించక అద్దెలు చెల్లించక వాటిని మూసేసి కుట్రలో భాగంగానే యంగ్ ఇండియా



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పేరుతో విద్యార్థులను మోసం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి తెర లేపారన్నారు.రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి ముందు సమీకృత గురు కులాల వ్యవస్థను తీసుకోస్తామని చెప్పడం హాస్యాస్పదం అని, కేసీఆర్ ప్రారంభం నుండే సమీకృత గురు కుల వ్యవస్థను తీసుకువచ్చిందని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని ప్రయి వేట్ డిగ్రీ పీజీ,వృత్తి విద్య కోర్సులకు సంబధించిన కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు ఫీజు రీయి ంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో వారు కళాశాలలకు తాళలను వేశారని, రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి రావడానికి ప్రయివేట్ కళాశాలల విద్యార్థులను రెచ్చ గొట్టి ఓట్లు వేయించుకొని తీరా అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్లను విస్మరించి విద్యావ్యవస్థను రోడ్లపైకి తీసుకవచ్చిందనీ, వెంటనే ఫీజు ఫీజు రీయింబర్స్‌మెంట్ , స్కాలర్షిప్లను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ నాయుడు, మాధవ్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార బుట్టల పంపిణీ

నవతెలంగాణ - గట్టు

ఎల్ టీ ఐ మైండ్ ట్రీ భవిష్య భారత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఎల్ టీ ఐ మైండ్ ట్రీ భవిష్య భారత్ క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార బుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ ఎల్ టీ ఐ మైండ్ ట్రీ తరపున తమ ప్రాజెక్టు గ్రామాలకు చెందిన 15 మంది టీబీ పాంటిస్ కి ఫుడ్ బాస్కెట్ లు పంపిణీ చేశారు. డబ్ల్యూహెచ్వో డాక్టర్ మహేష్ మాట్లాడుతూ...టీబీ అనేది నిర్ధారణ అయిన తర్వాత ఆహారం తీసుకోవాలని అనిపించదు. కానీ ఆ సమయంలో ఇచ్చిన మందులను సక్రమంగా వాడుకోవాలని, క్రమంగా రెండు నెలల కాలంలో పూర్తిగా ఆకలి పెరిగి, నయం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. సూచించిన మేరకు ఎన్ని నెలలు చెబితే అన్ని నెలలు మందులను వాడుకోవాలని, రెండు వారాలు సక్రమంగా తిని మందులు వాడితే అయితే ఆకలి, బరువు పెరిగే అవకాశం ఉందని తెలిపారు.




ఈ భవిష్య భారత్ ఎల్.టీ. ఐ మినీ ట్రీ వారు ఇస్తున్న ఫుడ్ బాస్కెట్ నీ మీరే తినాలని అన్నారు .ఈ కార్యక్రమంలోని ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ బాలరాజు రాజారాం మల్లేష్ . డాక్టర్ రమేష్ మెడికల్ ఆఫీసర్ సాదిక్ సోమశేఖర్ నాయుడు బసయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, భవిష్య భారత్ సిబ్బంది, వెంకటేశ్వర్లు, లైవ్లిహుడ్ ఆఫీసర్, మునిస్వామి ప్రాజెక్టు సపోర్ట్ స్టాఫ్, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు హలీమ్, వినోద్, ప్రతాప్, వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

- పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం

నవతెలంగాణ - మల్దకల్

మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడేళ్ల నుంచి రూ.6 వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . గత ఏళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే కొన్ని ప్రవేశ పరీక్షలు పూర్తయి పై చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. పేద విద్యార్థులు అప్పులు చేసి మరి సర్టిఫికేట్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఒక్క పక్క విద్యార్థులు ఇబ్బం దులు, మరోవైపు ఆయా కళాశాలల యాజ మాన్యాలు అప్పులతో కళాశాలలను నడి పిస్తున్నాయని, జీతాలు చెల్లించలేమని సోమవారం నుంచి కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారు. దీనిని ప్రభుత్వం ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చించి,పేద విద్యార్థులకు నష్టం లేకుండా నిధులు విడుదల చేయాలని పీఎస్‌వీఎస్ కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో డిగ్రీ ,పీజీ కళాశాలల కంటే ప్రైవేట్ రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద విద్యార్థులే ఎక్కువగా ఉన్నారన్నారు. ప్రభుత్వ మొండి వైఖరితో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్



స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం చేస్తూనే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గం అని, తెలంగాణలో ఉన్నత విద్యారంగానికి ప్రాధాన్యత తగ్గించి విద్యను నిరుగార్చే ప్రయత్నం చేయడం దారుణం అన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో... పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమల్ (లడ్డు) , శివ, పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం కళాశాల కమిటీ సభ్యులు.. .సింగర్ సాయికుమార్ గౌడ్ , శ్రావణ్ ,శంకర్ ,శివ , భీమేష్ , షహీద్ ,చరణ్ , భీమేశ్ , సురేందర్ , తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడీ

- రూ.2,00790 నగదు, 6 బైక్ లు స్వాధీనం
- 12 మంది అరెస్ట్, పరారీలో ఒకరు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జమ్మిచేడు జమ్ములమ్మ దగ్గర గల ఎస్‌వీఆర్ లాడ్జీ లో పేకాట శిబిరంనిర్వహిస్తున్నట్లు గద్వాల రూరల్ పోలీసులకు నమ్మదగిన సమచారం రాగ ఎస్పీ టీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆద్వర్యంలో సిబ్బంది , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది సంయుక్తంగా పేకాట స్థావరం పై దాడీ నిర్వహించి 12 మందినీ అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నారని, వారి నుంచి రూ.2,00790 నగదు, 6 బైక్ లు , 13 మొబైల్స్ పోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

నేడు మాజీ జెడ్పీచైర్‌పర్సన్ గద్వాలకు రాక

నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గంలోని కేటీదొడ్డి, ధరూర్, గద్వాల మండలాలతో పాటు జిల్లా కేంద్రానికి మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ విచ్చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలలో పాల్గొని వాల్మీకి మహర్షికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని తెలిపారు. ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మల్దకల్ :



మండలంలోని కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన పటేల్ రామ చంద్రారెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం అనంతపురం దయ్యాల వాగు సమీపంలోని ప్రమాదవశాత్తు కారు కల్వర్టును ఢీకొట్టడంతో కారులో ఉన్న యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం 4:10 గంటలకు చోటు చేసుకుంది. వివరాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి కుమారుడు పటేల్ రామచంద్రారెడ్డి (28) బుధవారం తెల్లవారుజామున ఎర్రవల్లి చౌరస్తా నుంచి గద్వాలకు కారులో వస్తున్న క్రమంలో కారు అదుపుతప్పి బ్రిడ్జీ వాల్ ను బలంగా ఢీకొని కారు ముందు భాగం నుజ్జు, నుజ్జు అయ్యింది. కారులో ఉన్న రామచంద్రారెడ్డికి తీవ్ర గాయా లయ్యాయి. గమనించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బిజ్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై. శ్రీనివాసరెడ్డి గద్వాల ఆసుపత్రిలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పటేల్ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

అంతిమయాత్రలో ఎమ్మెల్యే..

మండలం కుర్తి రావుల చెరువు గ్రామంలో పటేల్ రామచంద్రారెడ్డి అంతిమయాత్రలో గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల మండలం పరిధిలోని అనంతపురం సమీపంలో దయ్యాల వాగు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పటేల్ ప్రభాకర్ రెడ్డి తనయుడు పటేల్ రామచందర్ రెడ్డి మృతి చెందారు. వారి స్వగృహం లోని కుర్తి రావుల చెరువు గ్రామంలో అంతిమ యాత్రలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని పాడెను మోసారు, ఆత్మకు శాంతి కలగాలని భగ వంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంటనే ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ,పీసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు. అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు బీఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు గద్వాల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపన్యాస పోటీలు

నవతెలంగాణ - మల్దకల్

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండలం మద్దెల బండ గ్రామంలో గురువారం దేవాలయ ప్రాంగణంలో ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరుగుతుంది.7వ తరగతి నుంచి డిగ్రీ, పీజీ విద్యార్థినీ, విద్యార్థులు (పురుషులు, స్త్రీలు) తమ పేర్లు నమోదు చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ వాల్మీకి సంఘం వారు కోరారు. రాత్రి 7:00 లకు స్థలము దేవాలయ ప్రాంగణం, ఈ కార్యక్రమానికి రాష్ట్ర వీహెచ్‌పీ ఉపన్యాసకులు వస్తారని పేర్కొన్నారు. మొదటి బహుమతిగా రూ.3000/- రెండవ బహుమతిగా రూ. 2000లు, మూడో బహుమతిగా రూ. 1000లు అందజేస్తున్నట్లు తెలి పా రు. పై బహుమతుల దాత కొత్తింటి జయమ్మ నారాయణ (మాజీ సర్ప ంచ్), ఈ కార్యక్రమం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార సమితి, వివిధ కుల సం ఘాల పెద్దమనుషుల సమక్షంలో నిర్వహించబడున గ్రామ పెద్దలు, విశ్వహి ందూ పరిషత్ వాల్మీకి సంఘం తెలిపారు.